# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 75 | గురువారం | 14 సెప్టెంబర్ 2023 | పేజీలు : 06 | వెల రూ. 5




## 15 వాహనాలు సీజ్

మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధి జగ్న తండలో గురువారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీఐ బాబు రావు ఆధ్వర్యంలో ఎస్ ఐ ఉపేందర్, వెంకన్న, 20మంది పోలీస్ సిబ్బందితో కలిసి ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించారు. ఇళ్లలో సోదాలు నిర్వహించి సరైన పత్రాలు లేని 15 వాహనాలను సీజ్ చేశారు. అనంతరం గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 350 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు.

**- వరంగల్ వాయిస్, బయ్యారం**




# ఎన్నికల ఖర్చులో.. మనమే టాప్

### బెంచ్ మార్క్ సెట్ చేసిన హుజూరాబాద్, మునుగోడు

### బై పోల్స్‌లో ఒక్కో ఓటుకు రూ.10వేలు.. తులం బంగారం అంటూ ప్రచారం

### కర్ణాటకలో నాలుగింతలు పెరిగిన ఎన్నికల వ్యయం

### మనం ఆచరిస్తున్నాం.. దేశం అనుసరిస్తోంది అంటున్న జనం

మనం ఆచరిస్తున్నాం.. దేశం అనుసరిస్తోందన్న డైలాగును అధికార పార్టీకి చెందిన నేతలు పదే పదే వల్లిస్తుంటారు. ఇది అక్షరసత్యంగా మారుతోంది. ఎన్నికల్లో అత్యధికంగా ఖర్చు చేసే రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలోనే ముందు వరుసలో ఉందని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు పద్మనాభ రెడ్డి ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. హుజూరాబాద్, మునుగోడు బై పోల్స్ లో ఒక్కో ఓటుకు రూ.10వేలు.. తులం బంగారం అంటూ చేసిన ప్రచారం ఇప్పుడు దేశమంతా విస్తరించనుందన్న ప్రచారం సాగుతోంది. మనల్ని అనుసరించిన కర్ణాటకలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఖర్చు నాలుగింతలు పెరిగినట్లు అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన త్వరలో రాష్ట్రంలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలంటే కనీసం రూ.100కోట్లు ఉండాల్సిందేనన్న అభిప్రాయం వ్యక్త మవుతోంది. **- వరంగల్ వాయిస్ ప్రతినిధి**

వివరాలు 2లో..

## పండుగలు మతసామరస్యానికి ప్రతీకలు

### నూతన గణేష్ మండపాల సమాచారాన్ని ఇవ్వండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్

6లో




2లో



## ఇదేమి న్యాయం..?

### నిధుల కేటాయింపులో పక్షపాతంపై సీరియస్

### గ్రేటర్ కార్యాలయం ఎదుట బీజేపీ కార్పొరేటర్ల సమావేశం




# ఎన్నికల ఖర్చులో.. మనమే టాప్

**బెంచ్ మార్క్ సెట్ చేసిన హుజూరాబాద్, మునుగోడు**

**బై పోల్స్ లో ఒక్కో ఓటుకు రూ.10వేలు..తులం బంగారం అంటూ ప్రచారం**

**కర్ణాటకలో నాలుగింతలు పెరిగిన ఎన్నికల వ్యయం**

**మనం ఆచరిస్తున్నాం.. దేశం అనుసరిస్తోందంటున్న జనం**

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** రాష్ట్రంలో ఇటీవల జరిగిన హుజూరాబాద్ ఉప ఎన్నిక కోసం చేసిన ఖర్చు దేశంలోనే రికార్డుగా పేరు తెచ్చుకుంది. పాల ప్యాకెట్లు పంచినట్లు ఆ నియోజకవర్గంలో ఒక్కో ఓటుకు రూ.6వేల నుంచి రూ.10వేల వరకు కవర్ లో పెట్టి ఇంటింటికీ పంచారు. అనంతరం జరిగిన మునుగోడు ఎన్నికల్లో ఖర్చు గత రికార్డులను బ్రేక్ చేశాయనే చెప్పవచ్చు. సుమారు 2.50లక్షల మంది ఓటర్లు ఉన్న మునుగోడు ఉప ఎన్నికల్లో ఖర్చు రూ.400కోట్లు దాటినట్లు ప్రచారం సాగుతోంది. ఈ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల ఖర్చే రూ.200కోట్లు దాటింది. ఓటరుకు నురుగా డబ్బు పంపిణీకి తోడు లీడర్ల కొనుగోళ్లు, ప్రచార ఖర్చులన్నీ మరో రూ.100కోట్లు దాటి ఉంటుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నెల రోజుల పాటు నియోజకవర్గంలోని ప్రతి ఊరిలో మందు, విందుతో జాతర సాగింది. ఆత్మీయ సమ్మేళనాలు, కులాల వారీగా సమావేశాల పేరిట పెద్ద మొత్తంలోనే ఖర్చు చేసినట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఇక భారీ సభలకు జనాన్ని తరలించేందుకు బీరు, బిర్యానీతోపాటు ఒక్కొక్కరికి రూ.500నుంచి రూ.1000వరకు చేతి ఖర్చులకు ఇచ్చినట్లు ప్రచారం సాగింది. కొన్ని పార్టీలు ఇంటింటికీ మటన్, చికెన్, మద్యం సరఫరా చేశారు. మందు, విందు కోసమే ఒక్కో కుటుంబానికి రూ.30వేల పైనే ఖర్చు చేసినట్లు చెప్పుకొచ్చారు. మునుగోడు నియోజకవర్గంలో ఒక్క నెలలోనే రూ.300కోట్ల లిక్కర్ సేల్ అయిందంటే ప్రచారం ఏ లెవల్ లో సాగిఉంటుందో చెప్పనక్కరలేదు.

## ఖర్చులో మనమే టాప్..

ఎన్నికల్లో అత్యధికంగా ఖర్చు చేసే రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలోనే ముందు వరుసలో ఉందని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు పద్మనాభ రెడ్డి చేసిన ప్రకటన చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్ లక్డికపూల్ లో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలు ఓటును అమ్ముకోవద్దని సూచించారు. ఎన్నికల్లో రాజకీయ నాయకులు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. డబ్బు పంపిణీ తర్వాత లిక్కర్ ప్రభావం తీవ్రంగా ఉందన్నారు. పోలింగ్, కౌంటింగ్ నిర్వహించే రోజుల్లో మాత్రమే మద్యం షాపులు బంద్ పెడుతున్నారన్నారు. అలా కాకుండా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటి నుంచే మద్యం షాపులను బంద్ చేయాలని సూచించారు.

## నాలుగున్నర రెట్లు ఎక్కువ..

ఎలక్షన్స్ అంటే లిక్కర్‌తో పాటు కరెన్సీ నోట్లకూ డిమాండ్ పెరుగుతోంది. ప్రచారానికి రావాలంటూ మందుని ఎరగా వేసి జన సమీకరణ చేస్తుంటారు. మాకే ఓటేయండి అంటూ డబ్బులు కూడా పంచుతాయి. ఇదంతా ఓపెన్ సీక్రెట్. అయితే..కర్ణాటకలో 2018 ఎన్నికలతో పోల్చి చూస్తే..ఈ సారి 4.5 రెట్లు ఎక్కువగా డబ్బుని సీజ్ చేసినట్టు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు దాడులు నిర్వహించి రూ.147 కోట్ల క్యాష్, రూ.84 కోట్ల విలువైన లిక్కర్, రూ.97 కోట్ల బంగారం వెండి, రూ.24 కోట్ల విలువైన డ్రగ్స్‌ని స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు.

## ఆశావహుల ఆందోళన..

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఎన్నికల ఖర్చులు అసాధారణంగా పెరిగిపోవడంపై ఆశావహుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ఖర్చును తలుచుకుంటేనే దడ పుడుతోందంటున్నారు. ఎన్నికల సంఘం నిబంధనలమేరకు ఒక్కో ఎమ్మెల్యే అభ్యర్థి రూ.40లక్షలకు మించి ఖర్చు చేయొద్దు. కాని ఇది కాగితాలకే పరిమితమవుతోంది. ప్రతి నియోజకవర్గంలో ప్రధాన పార్టీ అభ్యర్థులందరూ రూ.100కోట్లు మించే ఖర్చు చేస్తున్నారు. దీంతో నిజాయితీగా పోటీ చేసి ప్రజలకు సేవ చేయాలనుకుంటున్న వారు కనుమరుగవుతున్నారు. నోట్ల పంపిణీకి సంబంధించి పెద్ద మొత్తంలో ఫిర్యాదులు వచ్చినా ఎవరైనా ఆదారాలు చూపితేనే చర్యలు తీసకుంటామంటూ ఈసీ దాటవేయడం కూడా డబ్బున్న నేతలకు కలిసొస్తోంది. వాస్తవానికి ఆదారాలు సంపాదించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదే అని నిపుణులు చెపుతున్నా ఇవేమీ వారు పట్టించుకోవడం లేదు.




## కేటీఆర్ ప్రకటనపై హర్షం..

రాజన్న-సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో కుల వృత్తుల సంక్షేమ పథకాల అమలు కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖల మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తాను మందు, పైసలు పంచబోనని, పోలీసులను నమ్ముకుని రాజకీయాలు చేయడం తనకు చేతకాదని, ప్రజల దయ ఉంటే గెలుస్తానని, లేదంటే ఇంట్లో కూర్చుంటానంటూ చేసిన ప్రకటన ప్రస్తుత రాజకీయ పరిస్థితులకు భిన్నంగా ఉన్నప్పటికీ నిజాయితీ కలిగిన పౌరులు దీనిని స్వాగతిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన మిగతా అభ్యర్థులు కూడా మందు, డబ్బు పంచకుండా, న్యాయబద్ధంగా ప్రచారం చేయాలని సూచిస్తున్నారు. సక్రమ పాలన సాగాలంటే ప్రజలు కూడా అభ్యర్థుల నుంచి ఏమీ ఆశించకుండా ఓట్లు వేయాలని, అప్పుడే అభ్యర్థులను తమ ప్రాంత అభివృద్ధి గురించి ప్రశ్నించేందుకు అవకాశముంటుందంటున్నారు.

## ప్రారంభమైన ఎన్నికల ప్రక్రియ..

తెలంగాణతోపాటు దేశంలోని ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ప్రారంభించింది. ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో అధికారులు బదిలీలు, పోస్టింగులకు సంబంధించి జాతీయ ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణతోపాటు ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మిజోరాం రాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారుల(సీఈవో)కు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు తమ సొంత జిల్లాల్లో విధులు నిర్వర్తించకూడదని స్పష్టం చేసింది. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న పోస్టులో మూడేళ్లకు మించి పనిచేయకూడదని ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల్లో తమ బంధువులు ఎవరూ లేరని, తమపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారుల నుంచి డిక్లరేషన్ తీసుకోవాలని సూచించింది.

# ఇదేమి న్యాయం..?

**నిధుల కేటాయింపులో పక్షపాతంపై సీరియస్**

**గ్రేటర్ కార్యాలయం ఎదుట బీజేపీ కార్పొరేటర్ల సమావేశం**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహా నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపక్ష పార్టీలకు నిధులతో పాటు మాట్లాడే అవకాశం కూడా కల్పించడంలేదని ఆరోపిస్తూ భారతీయ జనతా పార్టీకి చెందిన కార్పొరేటర్లు గురువారం బల్దియా కార్యాలయం ఎదుట నిరసనగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశం మందిరంలో గౌరవ కేసీఆర్, గౌరవ కేటీఆర్ పదాలు తప్ప వేరే అంశాలపై చర్చే ఉండదని ఆరోపించారు. నూతన పాలకవర్గం ఏర్పడిన నాటినుంచి ఇప్పటివరకు ప్రతిపక్ష పార్టీలకు చెందిన కార్పొరేటర్లకు ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించక పోవడం దుర్మార్గమన్నారు. వరద నష్టం జరిగినా స్పందన లేదని ఆరోపించారు. మంత్రి కేటీఆర్ రూ.250 కోట్ల నిధులు ఇచ్చారని ప్రకటిస్తున్న పాలకవర్గం వాటిటి ఎక్కడ ఖర్చు చేశారో చూపించాలని డిమాండ్ చేశారు. తాను కూడా కార్పొరేటర్ గా గెలిచాకే మేయర్ అయిన విషయాన్ని మరిచాపోవద్దన్నారు. తాము కూడా ప్రజల మద్దతుతో కార్పొరేటర్ గా గెలిచిన వారిమే అంటూ గుర్తు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమృత్, హృదయ్, స్మార్ట్ సిటీ పథకాల కింద ఇచ్చిన నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం నగరాభివృద్ధికి ఒక్క రూపాయి ఇవ్వలేదని మండిపడ్డారు. మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు ఇచ్చిన నిధులే తప్ప మేయర్ గా సుధారాణి గెలిచాక ఒక్క రూపాయి కూడా ప్రతిపక్ష పార్టీలున్న డివిజన్లకు కేటాయించలేదన్నారు. మేయర్ సుధారాణికి ప్రతిపక్ష కార్పొరేటర్ల పట్ల గౌరవం లేదన్నారు. మేయర్ తీరును ఖండిస్తున్నట్లు బీజేపీ కార్పొరేటర్లు చాడ స్వాతి, జలగం అనిత, గుజ్జల వసంత తదితరులు ప్రకటించారు.

# లారీ ఢీకొని యువకుడి మృతి



**వరంగల్ వాయిస్, మల్హర్ :** లారీ ఢీ కొని యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం మల్హర్ మండలంలోని నాగులమ్మ క్రాస్ వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండలంలోని అన్సాన్ పల్లి గ్రామానికి చెందిన అజ్మీరా శ్రీనివాస్(18) గురువారం అడ్వాలపల్లి లంబాడీ తాండాలోని తమ బంధువుల ఇంట్లో జరుగుతున్న తీజ్ ఉత్సవాల్లో పాల్గొనడానికి తన బైక్ పై బయలుదేరారు. మండలంలోని నాగులమ్మ క్రాస్ రోడ్ నుంచి మల్లారం మధ్యలో తాడిచెర్ల వైపు వేగంగా వెళ్తున్న బొగ్గు టిప్పర్ ముందు ఉన్న లారీని ఓవర్ టేక్ చేసే సమయంలో టిప్పర్ ముందు భాగంలో గల బంపర్ బైక్ పై వెళ్తున్న శ్రీనివాస్ కి తగిలి కొంత దూరం ఈడ్చుకెళ్లడంతో తీవ్ర గాయాలపాలైన అక్కడికక్కడే మృతి చెందారు. యువకుడి మృతితో అన్సాన్ పల్లి, అడ్వాల పల్లి గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్, కాటారం సీఐ రంజిత్ రావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన తడక కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అది తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరకాల కంటెస్టెడ్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, ఓబీసీ జిల్లా కార్యదర్శి సముద్రాల రవి, చేనేత సెల్ కన్వీనర్ కందకట్ల సదానందం, మంగ మల్లికార్జున్, కామగాని సమ్మయ్య, కామగాని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దామోదర్ కు కీర్తి పురస్కారం



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం, హైదరాబాద్ వారు ప్రతి ఏడాది వివిధ రంగాలలో విశేష కృషి చేసిన 45 మంది ప్రముఖులకు కీర్తి పురస్కారాలను అందజేస్తుంది. అందులో భాగంగా ఈ సంవత్సరం పర్వతగిరి మండలంలోని గోపనపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న మేకిరి దామోదర్ కు విద్యా రంగంలో గత 25 సం.లుగా చేస్తున్న విశేష కృషికి గాను బైరగోని మల్లయ్య గౌడ్ స్మారక కీర్తి పురస్కారంతో పాటు రూ.5116 నగదు బహుమతిని అందుకున్నారు. విశ్వవిద్యాలయంలోని ఎన్.టి.ఆర్. కళా ఏర్పాటు చేసిన పురస్కార ప్రధాన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ప్రొ. తంగెడ కిషన్ రావు మరియు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహావిద్యాలయ ఛాన్సలర్ ప్రొ. ఎస్. జయరామరెడ్డి గారల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా గోపనపల్లి గ్రామ సర్పంచ్ పంజ మహేష్, ఉప సర్పంచ్ సూర అశోక్, ఎంపిటిసి సూర రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్ రావు, ఉపాధ్యాయులు ప్రణయ్ కుమార్, కరుణాకర్, శ్వేత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వాసవి, అబ్దుల్ గఫార్, ఫరీద్, కుమారస్వామి, సదానందం, శ్రీధర్, మండలంలోని ఉపాధ్యాయులు, వరంగల్ జిల్లా సాహితీవేత్తలు మేకిరి దామోదర్ కు అభినందనలు తెలియజేశారు.

# చెన్నాపురం సర్పంచ్‌కు గ్రామీణ అవార్డు



**వరంగల్ వాయిస్, రేగొండ :** నూతనంగా ఏర్పడిన గోరుకొత్తపల్లి మండలం చెన్నాపూర్ గ్రామపంచాయతీ స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నికైంది. ఈ మేరకు గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా సర్పంచ్ దేవనూరి ప్రణతి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సురేందర్ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయం డీఆర్డిఓ పురుషోత్తం, సీఈవో విజయలక్ష్మి మండల పరిషత్ అభివృద్ధి అధికారి సురేందర్ గౌడ్ తో పాటు మండల పంచాయతీ అధికారి గడ్డం రాంప్రసాదరావులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

## కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

## సీఐటీయూ జిల్లా నాయకులు బొల్లం అశోక్



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** అంగన్వాడీలకు ఉద్యోగ భద్రతతో పాటు, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, అంగన్వాడీలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా నాయకులు బొల్లం అశోక్ కోరారు. గురువారం తొర్రూర్ లో నాలుగో రోజు సమ్మెలో భాగంగా తొరూర్ ప్రాజెక్టు కార్యాలయం నుంచి పాలకేంద్రం సెంటర్ వరకు మానవహారం నిర్వహించి ఆఫీస్ ముందు ధర్నా చేశారు. ఏసిడిపిఓ ఇందిర కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం ఈ సమ్మెను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా నాయకులు బొల్లం అశోక్, ప్రాజెక్ట్ కార్యదర్శి పసుల స్వరూపాలు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 10 లక్షల రూపాయలు, హెల్పర్లకు రూ. ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, అంగన్వాడీలు వాలంటరీ రిటైర్మెంట్ కోరితే రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి, ప్రమాద భీమా సౌకర్యం క్రింద రూ . 5 లక్షల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్ లుగా గుర్తిస్తూ ప్రభుత్వం ప్రకటించిన సర్కులర్లను వెంటనే జారీ చేయాలని, ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని అంగన్వాడీ సెంటర్లకు పక్కా భవనాలు నిర్మాణం చేపట్టి మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీసీ నాయకులు బంధు మహేందర్, సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీను, రవి, దర్గయ్య,, యాకన్న సుమన్,అంగన్వాడీ యూనియన్ నాయకులు శైలజ,సుకన్య, మంజుల ఝాన్సీ సరళ లలిత సంధ్యారాణి రాజేశ్వరి, యకలక్ష్మి, రేణుక తొర్రూర్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న పెద్దవంగర తొర్రూర్ మండలాల అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అందరూ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

## గులాబీ గూటికి తొర్రూరు మండల నాయకులు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ తొర్రూరు మండల శాఖ అధ్యక్షుడు జక్కుల రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి గులాబీ గూటికి చేరారు. హైదరాబాద్ లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ ఎస్ లో చేరారు. గురువారం సాయంత్రం రాం రెడ్డికి గులాబీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, బిఆర్ ఎస్ లో చేరిన రామ్ రెడ్డిని సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఆయనకు పార్టీలో సముచిత గౌరవం కల్పిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ గెలుపు కోసం పని చేయాలని సూచించారు. ప్రజలు వాస్తవాలను గ్రహించాలని, కనువిప్పుతో ప్రవర్తించాలని అభ్యర్థించారు.



# ఘనంగా హిందీ దివాస్

**వరంగల్ వాయిస్, కాటారం :** కస్తూర్బా గాంధీ బాలికల గురుకులం, జూనియర్ కళాశాలలో హిందీ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థినీలు మూడు లఘునాటికలను ప్రదర్శించారు. హిందీ భాష గొప్పతనాన్ని ప్రతిబింబిచేలా నృత్యాలు, పాటలు , ఉపన్యాసాలు జరిగినవి. హిందీ భాష గొప్పతనాన్ని వర్ణిస్తూ హిందీ భాషోపాధ్యాయురాలు ఐ.రాజమణి, ప్రిన్సిపాల్ చల్ల సునీత లు తమ ఉపన్యాసంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చల్ల సునీత హిందీ భాషోపాధ్యాయురాలు రాజమణి, సుజాత, కవిత , నళిని, నాజియా, అరుణ, లక్ష్మి, మణిమాల, సరిత , శ్రీలత , శిరీష, విద్యార్థినులు పాల్గొన్నారు.

# 17న జాతీయ జెండా ఆవిష్కరణ

## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** ఈనెల 17న తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఒక ప్రకటనలో కోరారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం, జయశంకర్ భూపాలపల్లిలో ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది , ప్రజలు పాల్గొననున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.



# ఘనంగా బోనాల పండుగ

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని 31 డివిజన్ న్యూ శాయంపేటలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, డివిజన్ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిరసన తెలిపితే అరెస్టులా..

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణలో కేసీఆర్ సర్కార్ పోలీస్ అధికారులను అడ్డుపెట్టుకుని అరాచక పాలన కొనసాగిస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగారపు కిషన్ రెడ్డి నిరుద్యోగులకు మద్దతుగా చేపట్టిన దీక్షను కెసిఆర్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని భగ్నం చేయడాన్ని నిరసిస్తూ గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జిల్లా బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో రాస్తారోకో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

# అతి విశిష్టమైన దర్గా



## గిలాప్, చాదర్ సమర్పించి, ప్రత్యేక ప్రార్థనలు చేసిన దాస్యం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కులాలు, మతాలకు అతీతంగా దర్గా ఉత్సవాల్లో పాల్గొనడం మతసామరస్యానికి ప్రతిక అని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. గురువారం హనుమకొండలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ..ప్రపంచంలోనే అతి విశిష్టమైన దర్గా మనది అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని పండగలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్య మంత్రి కేసిఆర్ నాయకత్వంలో ఒకవైపు సంక్షేమం, మరొకవైపు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతూన్నాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని మతాలకు,అన్ని పండుగలకు గౌరవిస్తూ, ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో జీవించేలా చూస్తోందని తెలిపారు. ప్రతి పండుగను కూడా ప్రభుత్వమే అధికారికంగా జరుపుతోందని అన్నారు. అనంతరం కాజీపేటలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన దర్గాకు క్యాంపు కార్యాలయం నుండి గిలాప్,



చాదర్ ను సమర్పించారు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో మైనారిటీ కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారీ, రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వేంకటేశ్వర్లు , మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్, ఖాదీ బోర్డు చైర్మన్ మౌలానా యూసుబ్ జాహిద్, వక్ఫ్ బోర్డు చైర్మన్ మాసి ,కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, లైబ్రరీ చైర్మన్ ఆజీజ్ ఖాన్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, మైనారిటీ కమిషన్ సభ్యులు దర్శన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# సీపీని కలిసిన ఏసీపీ

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ జిల్లా వర్దన్నపేట ఏసీపీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన దురిశెట్టి రఘు చందర్ గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీకి సీపీ శుభాకాంక్షలు తెలిపారు.

# పాస్టర్స్ నూతన కమిటీ ఎన్నిక



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** డోర్నకల్ మండల పాస్టర్స్ ఇవాంజెలిస్ట్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు టిసిసి జిల్లా అధ్యక్షులు జల్లా అబ్రహం తెలియజేశారు. గురువారం తోడేళ్ళగుడెం బైబిలు మిషను బేతెల్ ప్రార్థనా మందిరంలో జరిగిన ప్రత్యేక ఫెలోషిప్ సహవాస కూడిక ముఖ్య అతిథులుగా ఎం సుదర్శన్,పాస్టర్ రత్నం హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవుని వాక్యాన్ని బోధించి సేవకులను బలపరిచారు. కార్యక్రమంలో పిసిసి స్టేట్ కన్వీనర్ నిరీక్షణ రావు, దేవదాసు, దావీదు, డేవిడ్ రాజ్, యోసేపు, ఆనందరావు, విజయరాజ్, నరేష్ కుమార్, డానియల్, సురేష్, ఆపరంజి, ప్రభుదాస్, దానియేలు, మత్తయి, ఆమోస్, టైటాస్, మోసే, సురేష్, జెర్మియా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చెంతకే ప్రభుత్వ వైద్య విద్య

## ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి

## 15 న మెడికల్ కాలేజీ ప్రారంభం



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి:** భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో భూపాలపల్లి శాసన సభ సభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామమైన భూపాలపల్లి దినదినాభివృద్ధి చెందుతూ జిల్లాగా ఏర్పడి నేడు భూపాలపల్లి జిల్లా వైద్య సేవలకు నిలయంగా నిలుస్తుందన్నారు. భూపాలపల్లి జిల్లాలో 100 పడకల ఏరియా హాస్పిటల్ తో పాటు, మెడికల్ కాలేజ్, ఆయుష్ హాస్పిటల్ వచ్చి భూపాలపల్లి మెడికల్ హబ్ గా అభివృద్ధి చెందడం జరిగిందన్నారు. భూపాలపల్లి మెడికల్ కళాశాల వల్ల విద్యార్థులకు వైద్య విద్య లో సీట్ల సంఖ్య పెరిగి విద్యార్థులు ఇతర దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రతి ఒక్కరూ ఇక్కడే వైద్య విద్యను అభ్యసించే అవకాశం వచ్చిందని పేర్కొన్నారు. ఈ నెల 15 న ముఖ్యమంత్రి కేసీఆర్ వర్చువల్ గా 9 మెడికల్ కళాశాలను ప్రారంభించనున్నారని వెల్లడించారు. అదే విధముగా 16 వ తేదీన నూతన మండలంగా ఏర్పడిన గోరికొత్తపల్లి మండలం యొక్క తహసీల్దార్ కార్యాలయం ను మంత్రి సత్యవతి రాథోడ్ చేతుల మీదుగా ప్రారంభించనున్నామని తెలిపారు. తద్వారా గోరికొత్తపల్లి ప్రజల కు అడ్మినిస్ట్రేషన్ సకాలంలో చేకూరుతుందన్నారు. అదే విధంగా భూపాలపల్లి నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా 50 కోట్ల రూపాయల నిదులను మంజూర చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అందులో భాగంగా ముందుగా 30 కోట్లు ఒక్కసారి, మిగిలిన 20 కోట్లు మంజూరు చేయగా భూపాలపల్లి పట్టణంలో తాను వార్డు విజిటింగ్ చేసినప్పుడు, తన దృష్టికి వచ్చినవి, మున్సిపల్ కౌన్సిలర్లు చెప్పిన ముఖ్యమైన పనులను గుర్తించి అడ్మినిస్ట్రేషన్ సాంక్షన్ కొరకు పంపించడం జరిగిందని వివరించారు. త్వరలోనే వాటికి టెండర్లు పిలిచి, పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో భూపాలపల్లి నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ తన్నుకున్నారు..

## కాంగ్రెస్ సమావేశం రసాబాసా



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెసు పార్టీ సమావేశంలో వర్గవిభేదాలు మరోసారి బయటపడ్డాయి. డాక్టర్ మురళినాయక్ ను వేదికపైకి పిలువాలంటూ ఆయన వర్గీయులు పెద్ద ఎత్తున అందోళన చేశారు. స్టేజీ పైకీ దూసుకెళ్లి హంగామా సృష్టించారు. తన్నుకున్నంత పని చేశారు. కొంత కాలం అసలు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. మహబూబాబాద్ పార్లమెంటు ఇన్ చార్జ్ మాజీ ఎంపీ మీనాక్షీ నటరాజన్ సమక్షంలో బాలరాం నాయక్, మురళి నాయక్ వర్గాల మద్య జరిగిన రచ్చ చర్చనీయాంశం అయింది. దీంతో సమావేశం నుంచి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతు మాదవ రెడ్డి మధ్యంతరంగానే వెళ్లిపోయారు. మహబూబాబాద్ ఆర్థి గార్టెన్ లో నిర్వహించిన పార్లమెంటు ముఖ్య కార్యకర్తలు సమావేశానికి హాజరైన మాజీ మంత్రి బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్య, వెన్నం శ్రీ కాంత్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# రాష్ట్రంలో దీక్ష చేసే హక్కు లేదా..?

## కిషన్ రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికం

## బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ సమాజాన్ని,నిరుద్యోగ యువతను మాయమాటలతో మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిన్న హైదరాబాద్ లోనీ ధర్నా చౌక్ వద్ద నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా 24గంటల ఉపవాస దీక్ష ద్వార నిరసన తెలియజేస్తున్నా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డిని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఆ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆరోపించారు. గురువారం హనుమకొండ అదాలత్ జంక్షన్ లోని అమరవీరుల స్థూపం వద్ద కేసీఆర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. కేసీఆర్, బీఆర్ఎస్ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందం గౌడ్, కార్పొరేటర్లు చాడ స్వాతి, రావుల కోమల, గుజ్జుల వసంత, జిల్లా నాయకులు చీర్ర నర్సింగ్ గౌడ్, బైరి శ్రావణ్, తీగల భరత్ గౌడ్, సయ్యదుద్దిన్, మాలోతు నాను నాయక్, గంట దేవేందర్ రెడ్డి, చల్లా జైపాల్ రెడ్డి, గ్రై సారంగపాణి, మాట్ట రాజశేఖర్ రెడ్డి, ఆకుల శ్రీకాంత్, వేణు, గొర్రె ఓం ప్రకాష్ యాదవ్, మధుచంద్ర యాదవ్, గందసిరి శ్రీకాంత్, సులోచన, శ్రీదేవి, మాధవి, యువ మోర్చ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ సినిమా
గురువారం 14, సెప్టెంబర్ 2023 5

# అనుభవాలను గుండెల్లో దాచుకున్నా..



కృతి సనన్ ఇప్పుడు నేషనల్ అవార్డు పొందిన యాక్ట్రెస్. ఈ విషయాన్నే చెబుతూ, ఈ గుర్తింపు తనకు అప్పనంగా రాలేదని అంటున్నారు కృతి. మనం ఒక స్థాయికి ఎదిగాం అంటే... దాని అర్థం, ఎన్నెన్నో మింగుడు పడని అనుభవాలను గుండెల్లో దాచుకున్నామనే... అంటున్నారు కృతి. నలుగురి ముందు అవమానాలు కొన్నిసార్లు తప్పవని చెప్పారు కృతి సనన్. మోడలింగ్ చేసే సమయంలో తనకు అలాంటి అనుభవాలు చాలానే ఉన్నాయంటున్నారు ఈ బ్యూటీ. ఒక సారి హై హీల్స్ వేసుకుని బురదలో డ్యాన్స్ చేయలేకపోయినప్పుడు కో ఆర్డినేటర్ అందరి ముందు చెడామడా తిట్టారని, తన తప్పు లేకపోయినా పడినట్టు చెప్పారు. కృతి సనన్ ఇప్పుడు నేషనల్ అవార్డు పొందిన యాక్ట్రెస్. ఈ విషయాన్నే చెబుతూ, ఈ గుర్తింపు తనకు అప్పనంగా రాలేదని అంటున్నారు కృతి. మనం ఒక స్థాయికి ఎదిగాం అంటే... దాని అర్థం, ఎన్నెన్నో మింగుడు పడని అనుభవాలను గుండెల్లో దాచుకున్నామనే... అంటున్నారు కృతి. ఎవరో ఏదో అన్నారని ఆగిపోకూడదని అప్‌కమింగ్ హీరోయిన్లకు తనవంతుగా సలహా ఇస్తున్నారు కృతి. మన మీద మనకు నమ్మకం, మన ప్రతిభ మీద నమ్మకం ఎప్పుడూ ఉండాలని చెప్పారు. లు హిట్ అయినా, ఫ్లాప్ అయినా అసలు పట్టించుకోకూడదని, కాకపోతే వాటి వల్ల ఎంతో కొంత నేర్చుకోవాలని చెబుతున్నారు ఈ బ్యూటీ. ప్రస్తుతం నార్త్ మీదే ఫోకస్ చేస్తున్నారు కృతి సనన్. ఇటీవల ప్రభాస్‌తో నటించిన ఆదిపురుష్ థియేటర్లలో పెద్దగా ఆడలేదు. అయినా ఆ లో సీతమ్మ తల్లిగా కృతి మెప్పించారనే అన్నారు సినీ విమర్శకులు. మన పని మనం వంద శాతం చేసినప్పుడు హాయిగా నిద్రపడుతుందన్నది కృతి నమ్మే ఫిలాసఫీ. మీ దగ్గర వెయ్యి రూపాయలున్నాయి. వాటిలో వంద రూపాయలను పోగొట్టుకున్నారు. ఆ వందా పోయిందని దిగులుపడుతూ, చేతిలో ఉన్న 900 రూపాయలను కూడా వదిలేసుకుంటారా? లేదు కదా... ఈ 900ని జాగ్రత్త చేసుకుంటారు కదా... యస్... అలా చేసుకోవడమే తెలివైన వాళ్ల పని. నేను చేసింది కూడా అదే అంటూ చెప్పబోయే విషయాన్ని ఎగ్జాంపుల్‌తో ఎక్స్ ప్లెయిన్ చేశారు కృతి సనన్.





## ‘జవాన్’ ఖాతాలో అరుదైన రికార్డు..

బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ నటించిన ‘జవాన్’ సినిమా రోజుకో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. విడుదలైన రోజు నుంచే థియేటర్లలో సక్సెస్‌ఫుల్‌గా రన్‌అవుతున్న ఈ సినిమా ఆరో రోజుఅన్ని భాషలకు కలిపి రూ. 28.50 కోట్లు వసూలు చేసింది. మొదటి రోజు రూ. 75 కోట్లు కలెక్ట్ చేసిన ఈ మూవీ ఆ తర్వాత రూ. 53.23 కోట్లు, రూ. 77.83 కోట్లు, రూ. 80.1 కోట్లు, రూ. 32.92 కోట్లు, రూ. 30 కోట్లు ఇలా పెద్ద మొత్తంలో వసూలు చేస్తూ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. ఈ క్రమంలోఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఈ రూ. 574.89 కోట్లకు పైగా వసూలు చేసి 600 కోట్ల క్లబ్‌లోకి చేరేందుకు సిద్ధమైంది. భారీ అంచనాలు క్రియేట్ చేస్తూ ప్రేక్షకుల ముందుకొచ్చిన ‘జవాన్’ సినిమాకు థియేటర్లలో పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. ఇందులో షారుక్ లుక్ కొత్తగా ఉందని, యాక్షన్ సీన్స్ అదిరిపోయాయంటూ సినిమా చూసిన నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా కామెంట్లు పెడుతున్నారు. ఇక ఈ సినిమాలో షారుక్‌కు జోడీగా తమిళ లేడీ సూపర్ స్టార్ నయనతార నటించగా.. విజయ్ సేతుపతి, సీనియర్ నటి ప్రియమణి , బాలీవుడ్‌నటి సాన్యా మల్హోత్రా, యోగిబాబు, సునీల్ గ్రోవర్ లాంటి స్టార్స్ కీలక పాత్రల్లో కనిపించి ఆడియెన్స్‌ను మెప్పించారు. దీపికా పదుకొణె, సంజయ్ దత్ లాంటి స్టార్స్ అతిథి పాత్రల్లో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం అందించగా.. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై గౌరీ ఖాన్ ఈ సినిమాను నిర్మించారు.

## డైరెక్టర్ అట్లీ మోసం చేశారు



ఒకానొక సమయంలో స్టార్ హీరోయిన్‌గా రాణించింది ప్రియమణి. పెళ్ళైన కొత్తలో.. తో మంచి క్రేజ్ తెచ్చుకుంది. తెలుగులో దాదాపు కుర్రహీరోలందరి సరసన నటించింది. అలాగే స్టార్ హీరోలతో కూడా జతకట్టింది నాగార్జున తో కలిసి రగడ, వెంకటేష్ తో కలిసి నారప్ప లో నటించి మెప్పించింది. తాజాగా జవాన్‌లో కీలక పాత్రలో నటించింది ప్రియమణి. గతంలో షారుఖ్ ఖాన్ నటించిన చైన్నై ఎక్స్ ప్రెస్‌లో స్పెషల్ సాంగ్ లో నటించి మెప్పించింది. ఆ తర్వాత ఇప్పుడు జవాన్ లో కనిపించింది. ఇదిలా ఉంటే దర్శకుడు అట్లీ తనను మోసం చేశాడని తెలిపారు ప్రియమణి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రియమణి మాట్లాడుతూ.. దర్శకుడు అట్లీ వీడియో కాల్ లో మాట్లాడుతూ.. జవాన్ లో నటించమని అడిగారు. అయితే నేను స్పెషల్ సాంగ్ అని అనుకున్నా కానీ ఆతర్వాత కీ రోల్ అని చెప్పారు.

## అంత తీసుకుంటున్నాడా..!

సూపర్ స్టార్ మహేష్ బాబు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కాంబినేషన్ లో రానున్న గుంటూరు కారం. దాదాపు 12 ఏళ్ల తర్వాత మహేష్ , త్రివిక్రమ్ కాంబినేషన్ లో రానుంది. దాంతో మహేష్ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. అతడు, ఖలేజా తర్వాత మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్ లో ఈ రానుంది. గుంటూరు కారం అనే పవర్ ఫుల్ టైటిల్ ను ఖరారు చేశారు. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ లో మహేష్ కు జోడీగా శ్రీలీల నటిస్తుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కాంబినేషన్ లో రానున్న గుంటూరు కారం. శ్రీలీలతో పాటు మీనాక్షి చౌదరి ఈ లో హీరోయిన్ గా నటిస్తుంది. ఈ అభిమానుల అంచనాలకు మించి ఉంటుందని తెలుస్తోంది. నిజానికి ఈ ఎప్పుడో షూటింగ్ జరుపుకోవాలి.. ఇక ఈ సంక్రాంతి కానుకగా వచ్చే ఏడాది జనవరి 12న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ తో మహేష్ బాబు మరో హిట్ కొట్టడం ఖాయం అంటున్నారు ఫ్యాన్స్. ఇదిలా ఉంటే మహేష్ బాబు ఈ కోసం దిమ్మతిరిగే రెమ్యునరేషన్ తీసుకుంటున్నారని ఫిలిం సర్కిల్స్ లో చక్కర్లు కొడుతున్నాయి. దాదాపు 200 కోట్ల భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ కు మహేష్ బాబు దాదాపు 80 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటున్నారని టాక్.



# అభివృద్ధిలో ఆదర్శం



**ఆత్మకూరుకి రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు**

**అందుకున్న సర్పంచ్ పర్వతగిరి రాజు**

**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** ఆత్మకూర్ గ్రామమే నా కుటుంబం.. గ్రామ అభివృద్ధి నా ధ్యేయమంటూ ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పట్టువదలని విక్రమార్కుడిలా శ్రమించిన సర్పంచ్ పర్వతగిరి రాజు శ్రమ ఫలించింది. రాష్ట్ర స్థాయి మొదటి ఉత్తమ అవార్డు అభించింది. ఆత్మకూర్ సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండే గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లా ఉన్నతాధికారుల సూచనలు, సలహాలు తీసుకుంటూ ఆత్మకూర్ గ్రామాన్ని అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. పర్వతగిరి రాజు విద్యాభ్యాసం పూర్తి కాగానే ఆర్మీలో చేరారు. తీవ్రవాదుల తూటాలతో కాలు ఫ్యాక్చర్ కావడంతో ఇంటికి పంపించారు. దీంతో ప్రజా సేవ చేయాలనే దృఢ సంకల్పంతో ఎంపీటీసీగా ప్రస్థానం మొదలుపెట్టి అంకితభావంతో సేవ చేయడంతో ప్రజలందరూ ఆత్మకూర్ జనరల్ స్థానంలో బహుజన బిడ్డ అయిన పర్వతగిరి రాజును అఖండ మెజారిటీతో సర్పంచిగా గెలిపించారు. వారి రుణం తీర్చుకునేందుకు ఎవరికీ ఏ కష్టం వచ్చినా కుటుంబ సభ్యుడిగా సేవ చేస్తున్నారు. గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి తెల్లవారుజాము నుండే పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టేవారు. గ్రామ పంచాయతీలో ఉన్న నిధులతో దాదాపు రూ.30 లక్షలతో గ్రామపంచాయతీ అభివృద్ధికి కాంప్లెక్స్ నిర్మించి అభివృద్ధికి పునాదులు వేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, తెలంగాణ సాంప్రదాయమైన బతుకమ్మ ఆడుకోవడానికి ఆట స్థలం ఇలా పలు కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశారు. అక్కడితో ఆగకుండా ప్రజలకు ఏవైతే అవసరం ఉంటాయో వాటిని గుర్తించి త్వరిత గతిన పూర్తి చేయించడంలో కృతకృత్యులయ్యారు. దీంతో రాష్ట్ర స్థాయిలో ఆత్మకూరు గ్రామానికి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు దక్కింది. దీనిని ఆ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ చేతులు మీదుగా రాజు అందుకున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు అందుకున్న చిందం సత్యనారాయణను ఆయన స్వగృమంలో గురువారం శ్రీ సాయి సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడైన సత్యనారాయణ మన సంఘంలో ప్రాథమిక సభ్యుడిగా ఉండడం గర్వకారణం అన్నారు. సంఘం అధ్యక్షుడు యాదవ రెడ్డి అవార్డు గ్రహీతకు అభినందలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి డి.రమేష్ మాట్లాడుతూ ఈ అవార్డు మన సంఘం సభ్యుడికి రావడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ దంపతులను శాలువా కప్పి పూల బొకే ఇచ్చి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రామ్ రెడ్డి, సభ్యులు సర్వోత్తం రెడ్డి, శ్రీధర్, సమ్మి రెడ్డి, మల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు మతసామరస్యానికి ప్రతీకలు

**నూతన గణేష్ మండపాల సమాచారాన్ని ఇవ్వండి**

**వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మన పండుగలు మతసామరస్యానికి ప్రతీకలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. రానున్న వినాయక చవితి, మిలాద్-ఉన్-నబి పండుగలను పురస్కరించుకొని సెంట్రల్ జోన్ పోలీసుల అధ్వర్యంలో శాంతి పరిరక్షణ కమిటీ సమావేశాన్ని ములుగు రోడ్డులోని వెంకటేశ్వర గార్డెన్స్ లో నిర్వహించారు. ట్రై సీటీ పరిధిలోని వివిధ మతాలకు చెందిన మత పెద్దలతో పాటు, గణేష్ నవరాత్రి మండళ్ళ నిర్వహకులు పాల్గొన్న ఈ సామవేశానికి సీపీ రంగనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గతంలో ఎన్నడు వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని. ఇదే సంస్కృతిని కోనసాగిస్తూ ఈ సారి కూడా శాంతియుతంగా పండుగలు జరిగేలా అన్ని వర్గాల ప్రజలు, మత పెద్దలు సహకరించాలన్నారు. ఈ సంవత్సరం నూతనంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాల సమాచారాన్ని సంబంధిత పోలీస్ అధికారులకు తప్పకుండా తెలియచేయాలన్నారు. అందువలన మండపం వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపే అవకాశం ఉంటుందన్నారు. గణేష్ మండపాల వద్ద భాధ్యత కలిగిన నిర్వహణ కమిటీ సభ్యులు, సీసీ కెమెరాలు ఏర్పాటు, షాట్ సర్క్యూట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డీసీపీ బారి, ఏసీపీలు బోనాల కిషన్, డేవిడ్ రాజు, జితేందర్ రెడ్డి, భోజరాజు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలతో పాటు మత పెద్దలు భద్రకాళి దేవాస్థానం ప్రధాన పూజరి శేషు, తెలంగాణ అర్చన సంఘం అధ్యక్షుడు గంగు ఉపేందర్ శర్మ, కాజీపేట దర్గా పీఠాధిపతి ఖుస్రూపాషా, మైనార్టీసెల్ సభ్యుడు దర్శన్ సింగ్, సామ్యూల్, అతీఖ్ రహమాన్, గణేష్ ఉత్సవ కమిటీ కో ఆర్డినేటర్ జైపాల్ రెడ్డి, ఉదయ్ కుమార్ మరికొందరు మత పెద్దలు పాల్గొన్నారు.

### సమన్వయంతో పనిచేస్తే నేరాల నియంత్రణ సులభం..

ఇతర రాష్ట్రాలకు చెందిన పోలీసులతో సమన్వయంతో పనిచేస్తే నేరాల నియంత్రణ సాధ్యపడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. వరంగల్ కమిషనరేట్ లో కొద్ది రోజుల క్రితం వివిధ ఆపార్టమెంట్లలో జరిగిన వరుస చోరీలకు పాల్పడిన అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టుతో పాటు, వారి నుంచి రూ. 2 కోట్ల విలువైన రెండు కిలోల పైగా బంగారు అభరణాలు స్వాధీనం చేసుకోవడంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ దర్యాప్తు బృందానికి పూర్తి సహకారాన్ని అందించిన కర్నూలు జిల్లా నాల్గవ పట్టణ ఇన్ స్పెక్టర్ శంకరయ్యతో పాటు స్టేషన్ కానిస్టేబుళ్ళు శ్రీనివాస్, నాగరాజులను గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అంతరాష్ట్ర నేరస్థులను పట్టుకోవడంలో ప్రధాన భూమిక పోషించిన వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మూడు గంటల కరెంట్ అన్న కాంగ్రెసా..

## మూడు పంటలకు నీళ్లు ఇచ్చిన కేసీఆర్ కావాలా..?

**ప్రజలే ఆలోచించాలి.. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**వరంగల్ వాయిస్, పరకాల :** వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ పార్టీ కావాలా..? మోటార్లను మీటర్లు పెట్టాలని చూస్తున్న బీజేపీ కావాలా..? మూడు పంటలకు నీళ్ళిచ్చి, నాణ్యమైన ఉచిత కరెంటు ఇచ్చి, పంట పెట్టుబడి అందించే బీఆర్ ఎస్ కావాలో ప్రజలు ఆలోచించాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సూచించారు. గురువారం గీసుగొండ మండలం శాయంపేట గ్రామంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన 870 మంది రైతులకు రూ.65.50లక్షల విలువచేసే నష్టపరిహారం చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ... అనాడు వ్యవసాయం దండుగ అన్న కాంగ్రెస్ పార్టీ నేడు మళ్ళీ వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలని అంటున్నదని ఆరోపించారు. నేడు తెలంగాణలో సీఎం కేసీఆర్ పాలనలో వ్యవసాయం ఒక పండుగల జరుగుతుందన్నారు. అనంతరం గీసుగొండ మండలం ఊకల్ హవేలీ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పంట నష్టపోయిన 974 మంది రైతులకు రూ.78.59లక్షల విలువచేసే నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్, రైతుబందు చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతులు, బీఆర్.ఎస్.నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవితాలలో వెలుగులు

**ఎమ్మెల్యే అరూరి రమేష్**



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. గురువారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని హసన్ పర్తి పెద్ద చెరువులో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి రూ.1లక్ష 85 వేల విలువగల 3.22 లక్షల చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హయాంలో మత్స్య కార్మికుల కష్టాలు తీరాయన్నారు. వారు ఆర్థికంగా ఎదిగాలని, డబ్బులు పెట్టి చేపపిల్లలను పెంచే స్తోమత లేని వారికి వంద శాతం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు రండి - ప్రభుత్వ చీఫ్ విప్ కు ఆహ్వానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** చారిత్రిక రుద్రేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 18వ తేదీ సోమవారం నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న మహాగణపతి నవరాత్రోత్సవాలకు హాజరు కావాల్సిందిగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ కు వేయి స్థంభాల గుడి కార్యనిర్వహణాధికారి వెంకటయ్య, ప్రధానచకులు గంగు ఉపేంద్ర శర్మ కోరారు. తొమ్మిది రోజులపాటు నిర్వహించనున్న కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను గురువారం ఆయనకు అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ను కూడా ఆహ్వానించినట్లు వెల్లడించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com